ప్రజాశక్తి

బుధవారం 21 జూన్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

తొ(ప)లకరింపు

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు
- వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు



తెనాలి ప్రాంతంలో వర్షానికి సందడి చేస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి-గుంటూరు

తొలకరి చినుకులు జిల్లాను పలకరించాయి. ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేసవి తాపం నుంచి గత రెండ్రోజులుగా జిల్లాలో పలు చోట్ల కురుస్తున్న వర్షాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. సోమవారం నర్సరావుపేట, వినుకొండలో వర్షాలు పడ్డాయి. మంగళవారం తెనాలి, మంగళగిరిలో భారీ వర్షం కురిసింది. రోడ్లు జలమయమయ్యాయి. గుంటూరు, పెదకూరపాడు, తాడేపల్లి, చేబ్రోలు తదితర మండలాల్లో కొద్దిపాటి జల్లులు పడ్డాయి. గుంటూరులో మంగళవారం కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రానికి ఒక్కసారిగా మబ్బులు పట్టి, జల్లులు కురవటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వర్షం రాకతో వాతావణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో రెండు నెలలుగా అధిక ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాలులతో అల్లాడుతున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు సాయంత్రం వేళల్లో కూడా బయటకు రాలేని విధంగా వేడి గాలులతో ఇబ్బంది పడిన నేపథ్యంలో వాతావరణం చల్లబడటంతో పిల్లలు ఆహ్లాదంగా ఆరుబయట ఆడుకున్నారు. రోడ్లపై ప్రజల సంచారం పెరిగింది. రోహిణీ కార్తె వెళ్లి, మృగశిర వచ్చి రెండు వారాలు దాటినా చినుకు జాడలేదు. సుమారు పదిహేను రోజులు ఆలస్యంగా నైరుతి రుతుపనాలు ప్రవేశించాయి. అక్కడక్కడా ప్రారంభమైన వర్షాలతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. ఇదే ఒరవడి కొనసాగితే జులైలో ఖరీఫ్ సీజన్ ఊపందుకునే అవకాశం ఉంది.

తెనాలి, మంగళగిరిలో భారీ వాన

ప్రజాశక్తి-తెనాలి



తెనాలి బోస్‌రోడ్డులో నీట మునిగిన ద్విచక్రవాహనాలు

'ఇన్నాళ్లకు గుర్తొచ్చానా వానా' అంటూ చిన్నారులు పట్టణంలో సందడి చేశారు. దాదాపు నెల రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలు, ఉక్కపోకలతో ఉక్కిరి బిక్కిరైన వారు ఒక్కసారిగా కురిసిన వర్షంలో తడిసి ముద్దయ్యారు. సందడి చేశారు. పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మేఘావృతమైన ఆకాశం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వర్షించింది. దాదాపు గంట సేపు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

నెల రోజులుగా తీవ్రమైన ▶ 2లో



ప్రాజెక్టు ప్రతిపాదిత స్థలంలో మంత్రి తదితరులు పరిశీలన

వరికపూడిశెలకు వచ్చేనెల శంకుస్థాపన

- హాజరుకానున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి : మంత్రి అంబటి
- ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశంలో ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులతు, అధికారులతో కలిసి పరిశీలన
- తొలిదశలో రూ.350 కోట్లతో పనులని చెప్పిన ఎమ్మెల్యే
- మాచర్లలో 50 పడకల ఆస్పత్రి భవనాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయపురిసౌత్, మాచర్ల

పల్నాడు ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం సాకారం కానుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పనులకు వచ్చేనెలలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ఈ మేరకు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి మంత్రి రాంబాబు మంగళవారం పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లుగా వరికపూడిశెల నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితం కావడం, అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో పల్నాడు ప్రాంత ప్రజలు ఇప్పటివరకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ 60 ఏళ్లుగా ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ కావడంతో కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇచ్చేందుకు ముందుకు రాలేదని, అటువంటి తరుణంలో కేంద్ర మంత్రులతో సిఎం మాట్లాడి అనుమతులను తెచ్చారని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్ ప్రాంతం కావడం, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఉండడంతో, అనేక అడ్డంకులు నడుమ కేంద్ర అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయడం వల్ల వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాల రైతులకు సాగునీరు, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికి తాను ▶ 2లో



8 లో

ఓటేయనందుకు బిజెపి దాడులు

త్రిపురలో సిపిఎం, ప్రజా సంఘాల కార్యకర్తపై, కార్యాలయాలపైన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గూండాలు అత్యంత పాశవికంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో వారికి అండగా సంఘీభావ నిధి వసూళ్లను చేపట్టారు. సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల నిధిని వసూలు చేశారు. ఇందులో భాగంగా తాడేపల్లి మండలంలో విరాళాల సేకరణ

రేయింబవళ్లు అక్రమంగా తవ్వకాలు



ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని ఉంగుటూరులో 125 ఎకరాల్లో విస్తరించి ఉన్న మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న చెరువులో రేయింబవళ్లూ మట్టిన అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. నిత్యం 30-40 ట్రాక్టర్ల ద్వారా నెమలికల్లు, ఉంగుటూరు గ్రామాల్లోని పొలాలు, ప్రైవేటు స్థలాలకు ట్రక్కు రూ.600-700 చొప్పున అమ్ముకుంటున్నారని తెలిసింది. ట్రాక్టర్ల శబ్దానికి గ్రామంలో ప్రజలకి కంటిమీద కునుకు లేకుండా పోతుందని స్థానికులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా అటువైపు ఎవరూ వెళ్లకుండా కొందరు దౌర్జన్యం చేస్తున్నారని, మద్యమూ అమ్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

నికో కంపెనీ ఎదుట కార్మికుల నిరసన 8

3న గిరిప్రదక్షణకు ఆర్టీసి స్పెషల్ బస్

ప్రజాశక్తి-గుంటూరు

అరుణాచలంలో జూలై 3న పౌర్ణమి సందర్భంగా జరిగే గిరిప్రదక్షణ మహెూత్సవాలకు గుంటూరు 2 డిపో నుండి స్పెషల్ హైటెక్ బస్ ఏర్పాటు చేశామని ఎపిఎస్ ఆర్టీసి గుంటూరు-2 డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు జూలై 1వ తేదీన రాత్రి 9:15కు గుంటూరులో బయలు దేరి, జూలై 2న శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అదేరోజు రాత్రి అక్కడ నుండి బయలుదేరి పౌర్ణమి రోజు జూలై 3న ఉదయం అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు. దర్శనం తర్వాత 3వ తేదీ సాయంత్రం అరుణాచలంలో బయలుదేరి జూలై 4న 6:30 గంటలకు గుంటూరు చేరుతుందని, ఈ సర్వీస్‌లకు 96164 సర్వీస్ నెంబర్ల ద్వారా ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం ఉందని, ఒక్కో టిక్కెట్ ధర రూ.2420 అని తెలిపారు. అదనపు సమాచారం కోసం 7382894409, 7382896403, 7382898030, 9959225421 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

24న ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం జూన్ 24న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూపరాణి మంగళవారం తెలిపారు. వర్సిటీ డైట్‌మెన్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, ప్రముఖ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారని చెప్పారు. కార్యక్రమం ఉదయం 11.00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు.

సైడు కాలువలు నిర్మించండి

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని 16వ వార్డులో సైడు కాల్వలు నిర్మించకపోవడంతో మురుగునీరు రోడ్డు పైకొచ్చి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడంలేదన్నారు. రాకపోకలకూ ఇబ్బందిగా ఉందని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇళ్ల స్థలం అంగీకార పత్రాలు అందించిన సందర్భంగా పట్టణంలోని ముగ్గురోడ్డు 14వ వార్డులో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మంగళవారం స్థానికులు పాలాభిషేకం చేశారు. ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ ఎం.ప్రకాష్ మాట్లాడారు. వైసిపి పట్టణ కన్వీనర్ బి.వేణుగోపాలసోమిరెడ్డి, పండు, హైమావతి, రాణి, తిరుపతమ్మ, గోపి, రవీంద్ర, ప్రభాకర్, నాగభూషణం పాల్గొన్నారు.

ఆర్థిక విద్యపై రేపు ఆర్‌బిఐ క్విజ్

ప్రజాశక్తి - యడ్లపాడు

విద్యార్థులలో ఆర్థిక విద్య పై అవగాహన పెంచే లక్ష్యంతో జూన్ 21వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానో పాధ్యాయురాలు జి.విజయ భారతి అన్నారు. మండల పరిధిలో ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే 8,9,10 విద్యార్థులను గ్రూపునకు ఇద్దరు చొప్పున టీములుగా చేసి 20 ప్రశ్నలు అడుగుతామని అన్నారు. గెలుపొందిన టీమ్‌లకు ప్రథమ బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.4,000, తృతీయ బహుమతిగా రూ.3,000 నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన టీమ్‌ను మండలం తరఫున జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటుందని అన్నారు. మండలంలోని జెడ్ పి హైస్కూల్ హెచ్‌ఎంలు వారి పాఠశాలల నుండి మొత్తం ఇద్దరితో టీమ్‌ను, వాటిని ఎంపిక చేసిన టీచర్‌ను లేదా సోషల్ టీచర్‌ను పంపాల్సిందిగా సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికీ సర్టిఫికెట్ ఇస్తామని, టీమ్‌లను, వారిని తీసుకొచ్చే ఉపాధ్యాయులకు టిఎ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పోటీలకు ఆర్‌బిఐ ప్రతినిధిగా స్థానిక యూనియన్ బ్యాంకు వారు వ్యవహరించనున్నారు.

హెవీ మోటారు వెహికిల్

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు

హెవీ మోటారు వెహికిల్ డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్‌లో అడ్మిషన్లకు లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగిన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని డ్రైవర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్టీసీ గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇప్పటి దాకా ఈ స్కూల్లో 10 బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నాయని, త్వరలో 11వ బ్యాచ్ ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. సీట్లు పరిమితంగా 16 మాత్రమే ఉంటాయని, శిక్షణ పొందటానికి ఆసక్తి ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణలో ప్రతిరోజు ఒక గంట వాహనం వివిధ భాగాలు, వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్ల గురించి, రోడ్లపైన ఉండే పెయింటింగ్ మార్కుల గురించి రోడ్ల ప్రక్కన ఉండే సైన్ బోర్డుల గురించి, రోడ్ల ప్రక్కన ఉండే సిగ్నల్ బోర్డుల గురించి వివరంగా చెపుతారని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రాక్టికల్‌గా ప్రతి ఒక్కరిచేత 15 కిలోమీటర్లు బస్సును నడిపిస్తామని, మావద్ద వీడియో విజువల్స్ ద్వారా ప్రమాదాలు జరిగే తీరు చూయించి వాటి నివారణ మార్గాలు వివరంగా చెబుతామని, ఘాట్ రోడ్లులో భయం లేకుండా నడపటానికి కొండవీడు ఘాట్‌రోడ్డులో కోటప్పకొండ ఘాట్ రోడ్డులో బస్సు నడిపిస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి అయ్యాక ఫారం-5, ఫారం 5ఎ సర్టిఫికెట్లు జారీ చేస్తామని, వివరాలకు 8897371003, 7382894585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు ఎన్‌టిఆర్ స్టేడియంలో యోగా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయు ష్ శాఖ ఆధ్వర్యంలో జూన్ 21వ తేదిన స్థానిక ఎన్‌టిఆర్ స్టేడి యంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. వేణు గోపాల రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా దినోత్సవంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కుట్టు మిషన్లు అందిస్తున్న నాయకులు

కుట్టు మిషన్లు పంపిణీ


ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం మంగళగిరి టిడిపి కార్యాలయంలో దుగ్గిరాల మండలానికి చెందిన 15వ బ్యాచ్‌కు చెందిన 40 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత మిషన్లను, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు ఎ.భూలక్ష్మి, ఎ.జయసత్య, టి.జానకిదేవి, ఎం.వైష్ణవి, యు.దుర్గామల్లేశ్వరి పాల్గొన్నారు.

క్షయ పీడితులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయమవుతుందని వైద్యాధికారి డాక్టర్ డి.జీవనలత అన్నారు. కొల్లిపర మండలం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎస్‌బిఐ సహకారతో క్షయవ్యాధి పీడితులకు 3వ విడత పౌష్టికాహారం కిట్‌ను పంపిణీ చేశారు. డాక్టర్ డి.జీవనలత మాట్లాడుతూ క్షయవ్యాధి పీడితులు మనో ధైర్యంతో ప్రభుత్వం అందించే వైద్య సలహాలు, మందులు ఉపయోగించి, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షయవ్యాధి నివారించదగినదని, ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణ సులభతరం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం అవుతుందన్నారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ పి.రవికుమార్, సమాజ ఆరోగ్యాధికారి డి.స్వరూపరాణి, ఆరోగ్య విస్తరణాధికారి టి.నాగరాజు, పిహెచ్‌ఎన్ కోటేశ్వరి, షేక్ మస్తాన్‌బి పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీలో డాక్టర్ జీవనలత

తెనాలి, మంగళగిరిలో భారీ వాన

(మొదటి పేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు నమోదైన సంగతి విధితమే. రాత్రి పొద్దుపోయినా వాతావరణం చల్లబడలేదు. తెల్లవారుజాము వరకూ వేడి గాలులు వీచాయి. దీంతో కనీసం రాత్రివేళ నిద్రపోలేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. దీనికి తోడు అప్రకటిత విద్యుత్ కోతలు మరింతగా ప్రజలను ఇబ్బందికి గురిచేశాయి. ఈ నేపథ్యంలో వానలు వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపసమనం కలిగించాయి. భారీ వర్షానికి ప్రధాన వీధులన్నీ జలమయమయ్యాయి. బోస్‌రోడ్డులో పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి స్వరాజ్ థియేటర్ వరకు, చినరావూరు పార్కు రావిచెట్టు నుంచి స్టేషన్ రోడ్డు మలుపు వరకూ, కొత్తపేటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురు రోడ్డు, బుర్రిపాలెం రోడ్డులో జండా చెట్టు వరకూ రోడ్డుపై వర్షపునీరు భారీగా చేరింది. ద్విచక్ర వాహనాలు దాదాపుగా సగానికి పైగా మునిగిపోయాయి. దీంతో ఎక్కడి వాహనదారులు అక్కడే నిలిచాయి. వర్షం ద్వారా వచ్చిన చల్లదనాన్ని ఆశ్వాదించారు. మరోవైపు చిన్నారులైతే కొన్ని చోట్ల వర్షంలో తడిస్తూ కేరింతలు కొట్టారు. సంతోషంగా చిందులు వేశారు. ఇదిలా ఉంటే ఖరీఫ్‌లో పొలం దుక్కి దున్నేందుకు ఆశగా ఎదురు చూస్తున్న రైతాంగానికి ఈ వర్షం ఎంతో ఉపయోగకరమని రైతులు అంటున్నారు.



చేబ్రోలు మండలంలో వాన



మంగళగిరిలో వాన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో మంగళవారం వడగండ్ల వానతో భారీ వర్షం పడింది. ఈదురు గాలితో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులకు చెట్లు విరిగి కరెంటు స్తంభాలు పై పడ్డాయి. రత్నాల చెరువు, కూప్పురావు కాలనీలో చెట్లు విరిగాయి. వేగంగా వీచిన గాలులకు ఆటోలు ద్విచక్ర వాహనాలు పడిపోయినవి. కొన్ని ప్రాంతాల్లో కరెంటు అంతరాయం కలిగింది.

ప్రజాశక్తి - పెదకూరపాడు

భానుడి భగభగలతో మలమల మాడిన వద్దులు పిల్లలు వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. రెండు రోజుల నుంచి చిరుజల్లులతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 29వేల ఎకరాలు సాగుభూమి ఉంది. ఈ వర్షంతో వ్యవసాయ పనులకు రైతులు సిద్ధమవుతున్నారు. జూన్ నెలలో మండలంలో 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా సోమవారం 8.2 మిల్లీమీటర్లు కురిసింది. మంగళవారమూ వర్షం కొనసాగింది. గతేడాది జూన్‌లో ఏడు రోజులపాటు 49.4 మిల్లీమీటర్లే నమోదైంది. గత జూన్ నెలలో ఆరవ తేదీన నాలుగు మిల్లీమీటర్లు, 13వ తేదీన 11.2, 22వ తేదీన 7.2, 23వ తేదీన 3.8, 27వ తేదీన 18.8 , 28వ తేదీన 1.4, 29వ తేదీన 6.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

గతేడాది జూన్ 10వ తేదీన, 13వ తేదీలలో పత్తి విత్తనాలు నాటారు. ముఖ్యంగా గారపాడు, హుస్సేనగరం, లింగంగుంట్ల, ఖమ్మంపాడు, తదితర గ్రామాల్లోని గరువు భూములు, ఎర్ర నేలలలో వేసే రైతులు సాగు చేశారు. వరుసగా మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే గొర్రు తోలకం, గుంట తోలకం ఆ తర్వాత అచ్చు ద్వారా విత్తనాలు వేస్తారు. పచ్చిరొట్ట విత్తనాలు ఎదబెట్టడానికి కూడా ఆలస్యమైంది. పదును తర్వాతే ప్రత్తి విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి సూచించారు. హడావుడిగా విత్తనాలు వేసి నష్టపోయే పరిస్థితి తెచ్చుకోకూడదన్నారు.

వరికపూడిశెలకు వచ్చేనెల శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు వరికిపూడిశెల ఎత్తిపోతల పథకం ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు. 1996, 2008లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగలేదన్నారు. తాజాగా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడమే కాకుండా తొలి దశలో నిధులు మంజూరు చేసి పనులు పనులు ప్రారంభం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, ఎం.శ్రీనివాసశర్మ, ఎంపీపీ చింత శివరామయ్య, తాడిశెట్టి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మాచర్ల జెడ్‌పిటిసి ఎం.స్వామి, నాయకులు బి.శ్రీను, ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా తొలుత మాచర్లలోని ప్రభుత్వాస్పత్రిలో రూ.3 కోట్లతో నిర్మించిన 50 పడకల ఆస్పత్రి భవనాలను మంత్రి రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఆసత్రి అవసరమని సిఎంను కోడిన వెంటనే మంజూరు చేశారని చెప్పారు. వరికపూడిశెల పనులను తొలిదశలో రూ.350 కోట్లతో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, వైఎస్ఆర్ పార్టీ యువజన సంఘం నాయకులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, తురకా కిషోర్, రఘురామిరెడ్డి, తాడి వెంకటేశ్వరరెడ్డి, బివి రంగారావు, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.



ఆస్పత్రిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే కలెక్టర్

కాల్వలో దూకి మహిళ ఆత్మహత్య



ప్రజాశక్తి-తెనాలి

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు, స్థానికుల కథనం ప్రకారం గుంటూరు ఆర్టీసీ కాలనీకి చెందిన మద్ది చంద్రావతి (50) గత కొంతకాలంగా క్యాన్సర్, మరి కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఆమె పుట్టిల్లు వేజెండ్ల గ్రామం కావడంతో చంద్రావతి అక్కడికి చేరుకుంది. మంగళవారం వేజెండ్ల నుంచి సంగం జాగర్లమూడి వరకు బస్సులో ప్రయాణించిన ఆమె, అక్కడ కాలువలోకి దూకింది. స్థానికులు స్పందించి ఆమెను వెలికి తీసే ప్రయత్నం చేయగా ,అప్పటికే ఆమె మృతి చెందింది.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మండలంలోని కామేపల్లి గ్రామం వద్ద విద్యుత్ స్తంభాలతో ఆగి ఉన్న ట్రాక్టర్‌ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన రాచూరి గోపి(30), తండ్రి శేషయ్య ఇరువురు గంగిరెడ్డిపాలెం గ్రామం నుండి పిడుగురాళ్ళ వస్తుండగా మార్గం మధ్యలోని కామేపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని బైపాస్ వద్ద విద్యుత్ స్తంభాలతో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా వచ్చి ఢీకొట్టాడని దీంతో రాచూరి గోపి అక్కడక్కడే మృతి చెందాడని తండ్రి శేషయ్యకు గాయాలు అయ్యాయని తెలిపారు. పట్టణ ఎస్సై పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమ్మిత్తం మృత దేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు



గంజాయి విక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిను విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి. ఉమామహేశ్వర రెడ్డి మంగళ వారం మీడియాకు తెలిపారు. ఒరిస్సా నుంచి అక్రమంగా గుంటూరు కి గంజాయి తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుల్లో జనబందు జేన అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతని తో పాటుగుంటూరు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు, షేక్ బాదుల్లా, నక్క రవి తేజ , శ్రీకాకుళం కి చెందిన బి. కిరణ్ గంజాయి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 2.25కిలోల గంజాయి , రెండు బైక్ లు , రూ.50వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెడు వ్యసనాలకు బానిసై గంజాయి అమ్మకాలు చేస్తున్నారనీ అన్నారు. చట్ట విరుద్ధం గా ఎవరైనా కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవ నీ డి.ఎస్.పి. ఉమామహేశ్వర రెడ్డి హెచ్చరించారు. సి. ఐ. రామా నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వాహన చోదకులతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

వాహన చోదకులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-తెనాలి

మండల పరిధిలోని పెదరావూరు జంక్షన్ లో మంగళవారం రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు 35 వాహనాలు తనిఖీ చేయగా, వారిలో ఒక్కరు కూడా హెల్మెట్ ధరించ లేదని, 15 మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేదని, పదిమందికి వాహనాల ధ్రువీకరణ పత్రాలు లేవన్నారు. వారికి ఎస్ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఆర్టిఏ నిబంధనల ప్రకారం వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని, వాహనాలపై పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే చెల్లించాలని చెప్పారు. ఆయన వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



పొన్నూరులో ..

పొన్నూరులో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో మంగళవారం అర్బన్ సీఐ ఎం. బాబీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్, అంబేద్కర్ సెంటర్ల లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి లైసెన్స్ లేని వాహనాలు తనిఖీ చేయటంతో పాటు గతంలో 'ఈ' చలానా ద్వారా పెనాల్టీ వేసిన వాహనాలను తనిఖీ చేశారు. తక్షణమే 'ఈ' చలానా చెల్లించాలని సిఐ ఎం. బాబి వాహన చోదకులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని హెచ్చరించారు. ఎస్సై లు హసీమ్, రామబ్రహ్మం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

అనుమతులు లేకుండా చెరువు తవ్వకం

ప్రజాశక్తి-ఈపూరు

సాగు పొలాల వెంబడి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా చెరువు నిర్మాణం చేపడుతున్నారని బోడెపుడివారి పాలెం గ్రామస్తులు తహశీల్దార్ ఆర్ వెంకటేశ్వర్లు నాయక్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. చెరువు నిర్మాణం చేపడితే పొలాలు నీట మునిగి సాగు చేసుకొనేందుకు వీలు లేకుండా పోతాయని, పంట పొలాల సాగుతో జీవనం సాగించే తాము నష్టపోతామని, చెరువు నిర్మాణం అక్రమపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

మండలంలోని జమ్మల మడక గ్రామ సమీపంలో మే 30వ తేదీన జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు మంగళవారం రూరల్ సీఐ సమీముల్లా ఒక ప్రకటనలో వారిని కోర్టులో హాజరు పరచ నున్నట్లు తెలిపారు మతుడు చల్లా కాశిరెడ్డి ప్రధాన నిందితుడు చల్లా పార్వతీరెడ్డి ఇద్దరు అన్నదమ్ములు .వారి మధ్య ఎంతో కాలంగా పొలం వివాదం నడుస్తున్నదని సిఐ తెలిపారు ఆవివాదంలోనే 2015లో కాశిరెడ్డి పార్వతి రెడ్డిని హత్య చేసేందుకు ప్రయత్నించగా అతను బతికి బయటపడ్డాడని అప్పటినుండి అతను మాచర్ల లోనే ఉంటున్నాడని తెలిపారు అప్పుల పాలైన పార్వతి రెడ్డి ఈమధ్య పొలం అమ్మేందుకు ప్రయత్నించగా కాశిరెడ్డి అడ్డుపడ్డాడని అందుకని అతని చంపేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు కాశిరెడ్డి అతని బాబాయి వెంకట్రామిరెడ్డి 30వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో మాచర్ల వచ్చి తిరిగి జమ్మలమడుగు వెళుతుండగా జమ్మలమటక గ్రామ సమీపంలో ట్రాక్టర్ తో కాపుగాసిన పార్వతి రెడ్డి అతని బంధువు సీతారామరెడ్డి డ్రైవర్ జగన్నాథం కష్ణ లు కలిసి ద్విచక్ర వాహనంపై వస్తున్న వారిని ట్రాక్టర్ తో గుద్ది కింద పడవేశారని సిఐ తెలిపారు పడిన వారిలో కాశిరెడ్డిని ఇనుపరాడులతో తలపై కొట్టి హత్యచేశారని తెలిపేరు కేసులో నిందితులను మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు



ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

భార్య పై అనుమానం తో గొంతు నులిమి హత్య చేసిన భర్త కార్తీక్ ను పోలీసులు అరెస్టు చేశారు. సత్తెనపల్లి పట్టణ సిఐ యు శోభన్ బాబు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రెండవ వార్డు రంగా కాలనీ 11 లైనులో నివాసం ఉంటున్న ఒంటిపులి కార్తీక్ భార్య ఒంటిపులి అరుణను జూన్ 7తేదీన గొంతు నులిమి హత్యచేశాడు. ముద్దాయి ఒంటిపులి కార్తీక్ ను సోమవారం మధ్యాహ్నం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని సిఐ శోభన్ బాబు మంగళవారం తెలిపారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	46,973
మిర్చి ఎగుమతి :	44,569
మిర్చి నిల్వ :	15,755

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,500 - 24,000
నెం.5	10,500 - 22,000
273	11,000 - 21,000
341	9,500 - 21,500
4884	13,500 - 19,500
సూపర్ 10	19,000 - 23,000
	నాన్ ఏసి
తేజ	9,000 - 24,700
బడిగి	10,000 - 23,000
దేవనూరు డీలక్స్	10,000 - 22,000
తాలుకాయలు	5,000 -14,000
	ఏసి
334	13,500 - 22,000
నెం.5	23,200 - 23,200
341	19,800 - 23,000
తేజ	10,500 - 24,800
బడిగి	11,000 - 23,000
దేవనూరు డీలక్స్	17,000 - 19,000
తాలుకాయలు	7,000 - 12,000

మోటారు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఊడిజెర్ల గ్రామ సమీపంలోని నాగార్జునసాగర్ ప్రధాన కుడి కాలువలో ఉన్న వ్యవసాయ మోటార్లు దొంగతనం చేసే ముఠాను గ్రామస్తులు పట్టుకున్నారు. నల్గొండ తండాకు చెందిన రామావత్ బాబు నాయక్ మరికొందరితో కలిసి వ్యవసాయ మోటార్లు చోరీ చేస్తున్నారు.రమావత్ బాబు నాయక్ మరికొందరితో కలిసి సోమవారం రాత్రి మోటార్ ను చోరీ చేసే క్రమంలో గ్రామస్తులు ఇద్దరిని పట్టుకోగా మరో ఇద్దరు పారిపోయారని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఇద్దరు నిందితులను స్టేషన్ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బలరామి రెడ్డి తెలిపారు. అయితే గత కొద్ది రోజులుగా గ్రామంలో వ్యవసాయ మోటార్లు చోరీకి గురవుతున్నాయని గ్రామస్టులు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ముస్లిం బజారు జండా చెట్టు దగ్గరలో డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో ఫిరంగిపురం ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి, సిబ్బంది ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం రైడ్ చేయగా ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి రూ.2,800 స్వాధీన ం చేసుకుని వారిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని గణపురంలో రీ సర్వే పనులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ మంగళవాం అకస్మికతనిఖీ చేశారు. రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయో ఆరా తీశారు. రీ సర్వే పనులను వేగవంతం చేయాలని చెప్పిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఉదయం 7 గంటల నుండి రీసర్వే పనులు మొదలవుతున్నాయని ఈ పనులకు సంబంధించి నాలుగు టీంలు ద్వారా పని జరుగుతోందని తహశీల్దార్ ఎవి రమణ తెలిపారు. రీ సర్వే పనులకు రైతులు కూడా సహకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు


గణపురంలో రీ సర్వే పనులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

66 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

ప్రజాశక్తి-ఈపూరు

నరసరావుపేట డివిజన్ పరిధిలో 66 గ్రామాలలో భూ రీ సర్వే పూర్తయిందని, ఇందులో 42 ఎకరాలకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని ఆర్డిఒ శేషిరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూ రీ సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదును ఆన్‌లైన్‌లో ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ ఇనిమెళ్ళకు చెందిన రైతు చొక్కా వెంకటేష్ సర్వే నెంబరు 578లో 1.40 సెంట్లు భూమికి గాను రీ సర్వేలో 1. 21 సెంట్లు ఉన్నట్లు అధికారులు చూపారని, ఈ విషయమై స్పందనలో ఫిర్యాదు చేయగా అదే సర్వే నెంబర్ లోని ముళ్ళపాటి వీరయ్య తన 86 సెంట్లు భూమిని చొక్కా వెంకటేష్ పాస్ పుస్తకంలో ఎక్కించినట్లు ఫిర్యాదు చేశా రన్నారు. ఇద్దరి వద్ద నుండి ఈసీ, లింకు డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని తహ సీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్‌కు సూచించారు. రీ సర్వేకు సంబంధించి సమస్యలు ఏవైనా ఉంటే మొబైల్ మెజిస్ట్రేట్, స్థానిక డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలోనే సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.



మాట్లాడుతున్న ఆర్డిఒ శేషిరెడ్డి

మండలంలో బొగ్గరం, గుండేపల్లి, వనికుంట గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని, వనికుంటలో భూ హక్కు పత్రాలు పంపిణీకి సిద్ధంగా ఉంచామన్నారు. చిట్టాపురం, దాసులపల్లె,ఈపూరు, కొండాయపాలెం, కొండ్రముట్లలో రీ సర్వే పూర్తయి, భూ రికార్డు తయారు చేస్తున్నామన్నారు. అగ్నిగుండాల, ఇనిమెళ్ళ, కొచ్చర్లలలో రీ సర్వే జరుగుతుందని, రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను సర్వే అధికారులకు చూపించి సహకరించాలని కోరారు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిందని త్వరలో పూర్తి స్థాయిలో జరుగుతాయన్నారు.

ఈపూరు ఎంఇఒ-2 రామతులసి

ప్రజాశక్తి-ఈపూరు



ఈపూరు ఎంఇఒ-2గా ఎ.రామ తులసి మంగళవారం బాధ్య తలు చేపట్టారు. దుర్గి మండలం ముటుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదోన్నతిపై ఈపూరుకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేప ట్టిన ఎం ఇఒను పలువురు ఉపాధ్యాయులు కలిసి అభినం దించారు. రామ తులసి గతంలో ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో హిందీ పండిట్ గా బాధ్యతలు నిర్వహిం చారు. పదో న్నతి పై ఈపూ రుకు వచ్చిన రామతులసిని పూర్వ విద్యా ర్థులు దుశ్శాలువాతో సత్కరించారు. మండల విద్యా శాఖాధికారి ఎంఇఒ-1 స్థానంలో గతంలో ఇన్‌ఛార్జిగా పని చేసిన కె.బాబురెడ్డి కొనసాగుతారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఎంఇఒను సన్మానించిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండల నూతన ఎంఇఒ-2 గా బాధ్యతలు చేపట్టిన శివ నాగేశ్వరరావును యుటిఎఫ్ నాయకులు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు, రాజకుమార్, డాక్టర్ ఎంబి చిన్నమ్మ జి లింగారెడ్డి ఓర్సు సాగర్ బాబు ఎన్ వి వసంత కుమారి బుచ్చిరెడ్డి రామాచారి, నాసరయ్య, మరియ జ్యోత్స్న, జీవీకే ఎన్ ప్రసాద్, వీరయ్య పాల్గొన్నారు.

మైసూర్‌లో తెలుగు - కన్నడ కవితా గోష్ఠి

నరసరావుపేట వాసి గుండాల రాకేష్ ఎంపిక

ప్రజాశక్తి-నరసరావుపేట

కన్నడ సాహిత్య పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25 న మైసూరులో ప్రతిష్టాత్మకంగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న తెలుగు - కన్నడ కవితా గోష్ఠికి నరసరావుపేటకు చెందిన గుండాల రాకేష్ ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 120 మంది మాత్రమే పాల్గొనే కవితా గోష్ఠి కి సంబంధించిన ఉత్తర్వులు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గుండాల రాకేష్ కు పంపారు. శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాకేష్ సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ప్రధాన బాధ్యతలను అప్పగించడమే గాక మైసూరు సభకు ఎంపిక చేసిన కన్నడ సాహిత్య పరిషత్ కు, కళావేదిక ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ ప్రధాన కార్యదర్శి జి. ఈశ్వరీ భూషణం, రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు యోగ డేపై ప్రదర్శన

ప్రజాశక్తి - అచ్చంపేట



అంతర్జాతీయ యోగ దినోత్సవంగా జూన్ 21 తేదీని జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్టు అచ్చంపేట జడ్పీ పిహెచ్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆల పాటి సుజాత అన్నారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల లో యోగా టీచర్ ను మంగళవారం నియమించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులతో ర్యాలీ నిర్వహించారు. యోగ వలన కలిగే ప్రయో జనాలను యోగ ఇన్‌స్ట్రక్టర్ ఎ.కోటేశ్వరరావు వివరించారు.

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతి లోని యోగాశ్రమంలో తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు అమరావతి ఆయుర్వేద వైద్యశాల యోగ గురువు గిరి స్వామి తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉదయం 7 గంటల నుండి ఎనిమిది వరకు యో గా పై కార్యక్రమం ఉంటుందని చెప్పారు.


నకరికల్లులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశం

ప్రభుత్వాల వైఫల్యంతో ఇబ్బందులు

ప్రజాశక్తి-నకరికల్లు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో పెనుమార్పులు చేసి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని పల్నాడు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక భగత్‌సింగ్ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం మంగళవారం నిర్వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పోవడానికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫ ల్యమని విమర్శించారు. కౌలు రైతులకు యజమాని సంతకం లేకుండా గుర్తింపుకార్డు అందజేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కర్షక, కార్మిక వర్గాలు చేసే పోరాటాలలో సిపిఎం మద్దతు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి జి. పిచ్చా రావు, రైతు సంఘం మండల కార్య దర్శి ఇ.అప్పిరెడ్డి, పిడిఎమ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వి.రవినాయక్, జి.కుమారి, చిన్న గురు, బాల, సిహెచ్ కోటేశ్వరరావు, షేక్ సైదా, కోటా నాయక్ పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడండి

ప్రజాశక్తి - కారెంపూడి

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలని నరసరావుపేట జిల్లా వనరుల కేంద్రం డిడిఏ ఎం.శివకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని పేటసన్నగాళ్ళలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు మీదే ఆధారపడకుండా 20శాతం పోషకాలను సేంద్రీయ/ పచ్చిరొట్ట ఎరువుల రూపంలో 20 శాతం, పోషకాలను జీవన ఎరువుల రూపంలోనూ అందించాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడితే అందులోని భూసారం మొక్కలకు ఉపయోగపడకపోగా జింకు, ఇనుము మొదలైన సూక్ష్మ పోషకాలను కూడా మొక్కలకు అందనియదని తెలిపారు. మిరప పంట వేసే ముందు రెండు కిలోల అజోటా బాక్సర్ రెండు కిలోల పి ఎస్ బి రెండు కిలోల పోటాష్ ను విడుదల వేసే బ్యాక్టీరియా ఐదు కిలోల వామ్,100 కిలోల పశువుల ఎరువుల లో కలిపి వేసితే రసాయన ఎరువులపై పెట్టే ఖర్చులో 20 శాతం తగ్గించుకోవడమే కాకుండా నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం వేసవి పత్తి పొలాలను సందర్శించారు. మొక్కలు అక్కడక్కడ ఎర్రబడం గమనించి మెగ్నీషియం సల్ఫేట్ 10 గ్రాములు, యూరియా 10 గ్రాములు, వేద మల్టీకే 10 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి చల్లటి వేళల్లో పిచికారి చేయాలని సూచించారు. సాంకేతిక పరంగా అనుమానాలు ఉంటే గన్నవరంలోని కాల్ సెంటర్ ను 1552 52 నెంబర్ కి ఫోన్ చేయాలని రైతులకు సూచించారు.


పత్తి పొలాలను సందర్శిస్తున్న జిల్లా వనరుల కేంద్రం డిడి ఎ ఎం.శివకుమారి

సిపిఎం విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి- యడ్లపాడు

కార్పొరేట్ శక్తులతో కలిసి మతోన్మాదాన్ని పెంచి దేశ ప్రజలను అధో గతిలోకి తీసుకువెళుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టడానికి విశాల ప్రజా ఉద్యమం నిర్మించేందుకు అందరూ సహకరించాలని రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి వై.రాధాకృష్ణ అన్నారు. స్థానిక పిఆర్ విజ్ఞాన కే ంద్రంలో మంగళవారం సిపిఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రోశయ్య, టి.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడారు. జులై 1,2 తేదీలలో యడ్లపాడులో జరిగే రాష్ట్ర స్థాయి ప్రాంతీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయడానికి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. 20 మంది సభ్యులతో అధ్యక్షునిగా తోకల కోటేశ్వరరావు, కార్యదర్శిగా కె.రోశయ్య, కోశాధికారిగా జరుగుల శంకరరావుతో ఆహ్వాన సంఘం ఏర్పడింది.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి వై.రాధాకృష్ణ

'భారతి హాస్పిటల్'లో అరుదైన శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి-నరసరావుపేట



డాక్టర్ కె.నాగేశ్వరరావును అభినందిస్తున్న కలెక్టర్. జాయింట్ కలెక్టర్

ఇటీవల ఆరోగ్యశ్రీ ద్వారా అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసిన భారతీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.నాగేశ్వరరావుకు, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.సునీలకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అభినందనలు తెలిపారు. వెల్దుర్తి మండలం కొత్త పుల్లారెడ్డిపురం గ్రామానికి చెందిన 10 ఏళ్ళ మోహన్ సందీప్‌నకు పుట్టుకతోనే ప్రేగులో నరాలు లేక పోవడం చేత మోషన్ పాస్ చేసే గొట్టం ద్వారా మలం కిందకు రాకపోవడంతో పొట్ట బాగా వుబ్బి వుండేదని గుంటూరులో వైద్యుల సూచన మేరకు 3 నెలలు వయసులో ఒక ఆపరేషన్ చేశారు. అప్పటి నుండి ఆ బాబుకు పొట్టపక్క నుండి మల విసర్జనలో భాగంగా అనేక ఇబ్బందులు పడేవాడు. దీంతో, బాలుడి తల్లి దండ్రులు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలవగా మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.సునీలకు సూచించారు. భారతీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజ మాన్యంతో మాట్లాడి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయించారు. పోస్ట్ ఆపరేషన్ సమస్యలు ఎక్కువగా ఉం టాయని, చాలా వరకు వైద్యులు ముందుకు రాకపోవడంతో విజయవాడ నుండి స్పెషాలిటీ వైద్యులు, భారతీ హాస్పిటల్ వైద్యులు కలిసి 'డుహామిన్ పుల్ త్రూ' 'అనే ఈ అరుదైన ఆపరేషన్‌ను విజయవంతంగా చేశారు. అదేవిధంగా, సత్తెనపల్లికి చెందిన ఐదేళ్ళ ఆవుల పల్లవికి కూడా ఇదే విధంగా పుట్టుకతోనే మోషన్ రావాల్సిన గొట్టం ద్వారా రావడం లేదు. ఆ చిన్నారికి తక్షణ ఆర్థిక సాయం కింద కలెక్టర్ రూ.5 వేలు అందజేసి, 'ఆరోగ్యశ్రీ' ద్వారా ఉచితంగా వైద్యం అం దేలా చూడమని సునీలను ఆదేశించారు. భారతీ హాస్పిటల్ డాక్టర్ నాగేశ్వరరావుతో మాట్లాడి 'లూప్ కొలాస్టమి' అనే అరుదైన ఆపరేషన్ ను విజయవంతంగా చేశారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్, డాక్టర్ నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి, చట్టానికి విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్‌పై డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ కమిటీ, జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం, అడిగిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులే అనే బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలను గుర్తించి రెవెన్యూ డివిజనల్ అధికారి, వైద్యులతో బృందాన్ని ఏర్పాటు చేసి కారణాలు విశ్లేషించి నివేదిక అందజేయాలని కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సిహెచ్ రాజగోపాలరావు మాట్లాడుతూ ఈ చట్టంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ సహకారంతో ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చట్టాన్ని అమలు చేసే క్రమంలో పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. సెక్షన్ 3, 17, 20, 28లను అధ్యయనం చేసి, ఈ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే ఆసుపత్రులపై వెంటనే జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా రిజిస్ట్రేషన్‌కు 12 కేంద్రాలు, రెన్యూవల్ కోసం 6 కేంద్రాలు, రద్దు కోసం 2 కేంద్రాలు దరఖాస్తు చేసుకున్నాయని, సంతాన సాఫల్య కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు 8 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ శివరంజని, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రవీంద్రనాయక్, అనామీ వైద్యులు, డాక్టర్ నాగేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ బి.మనోరంజని, ఐఅండ్ పిఆర్ నుంచి వెంకటేశ్వర్లు, సీడ్స్ సంస్థ ప్రతినిధి రాణి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

30న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 30వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే రైతు సంఘం మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. ఉండవల్లిలో మంగళవారం రైతు సంఘం విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శివశంకరరావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చే వివిధ రకాల సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తేయడానికి సిద్ధమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన రైతులకు మద్దతు ధర అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ మోటార్లుకు మీటర్లు పెట్టే విధానం మానుకోవాలని హెచ్చరించారు. పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని, ఈ నేపథ్యంలో రైతు సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ధర్నాకు రైతులంతా తరలిరావాలని కోరారు. సమావేశంలో రాజధాని డివిజన్ అధ్యక్షులు కె.ఈశ్వరరెడ్డి, వీరాస్వామి, బక్కిరెడ్డి, ఎస్‌కె పీరూసాహెబ్, సాంబశివరావు పాల్గొన్నారు.



కాల్వలను తలపిస్తున్న సిసి రోడ్డు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సిసి రోడ్డు అయినా కొద్దిపాటి వర్షం పడినా మోకాళ్ల లోతు నీళ్లు నిలుస్తున్నాయి. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి 8వ వార్డులో రహదారి దుస్థితి అధ్వానంగా మారింది. మంగళవారం కురిసిన అకాల వర్షానికి కాల్వను తలపించేలా నీరు చేరింది. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో పరిసరాల్లోని డ్రెయినేజీ నీరు, వర్షపు నీరు రోడ్డుపై చేరుతోంది. గతంలో అనేకసార్లు ఇదే రోడ్డుపై వర్షపు నీరు చేరి, స్కూలుకు వెళ్లే చిన్నారులు జారిపడిన సందర్భాలు అనేకం. అనంతరం సిసి రోడ్డును వేసినా ఎత్తు పెంచకపోవడం వల్ల వర్షాలప్పుడు నీరు అధికంగా చేరి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ, మున్సిపల్ అధికారులు స్పందించి సిసి రోడ్డు ఎత్తును పెంచాలని కుంచనపల్లి మాజీ ఎంపిటిసి ఆరుమళ్ల చంద్రశేఖర్‌రెడ్డి కోరుతున్నారు.

డీఎస్‌ఓను కలిసిన డీలర్లు



ప్రజాశక్తి-తాడేపల్లి

డిఎస్ఒ కోమలి పద్మను తాడేపల్లి డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు గుంటూరులోని ఆమె కార్యాలయంలో మంగళవారం కలిశారు. డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు చర్చించారు. డిఎస్ఒను కలిసిన వారిలో తాడేపల్లి డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మానందనావు, జిల్లా ప్రెసిడెంట్ అంజయ్య, డిటి దుర్గారావు ఉన్నారు.

ప్రభుత్వాల వైఫల్యంతో శాంతిభద్రతలు కరువు

పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



మాట్లాడుతున్న రుద్రరాజు, పలువురు నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు శాంతి భద్రతలు కరువయ్యాయని పిసిపి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామం ఉప్పరపాలెం ప్రాంతంలో హత్యకు గురైన బాలుడు ఉప్పల అమర్నాథ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మంగళవారం తెనాలి వచ్చిన ఆయన పార్టీ నాయకులకు ఆ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు వైకుంఠపురం ఆలయం వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, మహిళలకు రక్షణ లేదని అన్నారు. సామాన్యులపై వైసిపి నేతలు విచక్షణా రహితంగా దాడులకు పాల్పడుతున్నారని, రాజోలులో బాలుడి కాళ్లు కట్టేసి దాడి చేసి, పెట్రోల్ పోసి తగులబెట్టడం చాలా దారుణమని అన్నారు. ఈ కేసులో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బాసటగా నిలుస్తుందని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ ఏపి వ్యవహారాల ఇన్‌చార్జి మలయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, స్థానిక నాయకులు పి.నాగ సూర్యశశిధరరావు, కె.బుల్లియ్య, శివప్రసాద్, పాల్గొన్నారు.

సాగు సమయం వచ్చినా కాల్వల పూడిక తీయరా?



పెదరావూరులో పంటకాల్వను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నమైనా పంట కాల్వల పూడిక తీతలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి అన్నారు. మండలంలోని పెదరావూరు, జగ్గడిగుంటపాలెం గ్రామాల్లో పంట కాల్వలను స్థానిక రైతులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ కాల్వల్లో గుర్రపుడెక్క, తూటికాడ పేరుకు పోయిందన్నారు. సాగునీటి విడుదలకు సమయం ఆసన్నమైనా కాల్వల పూడిక తీయకపోవటం సరికాదన్నారు. కొల్లిపర మండలం పిడపర్రు లాకులు పూర్తిగా దెబ్బతిన్నాయని, అధికారులు పరిశీలించటం మినహా వాటి మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు. భూమి శిస్తు వసూలులోనూ సైటు ఓపెన్ కావటంలేదంటూ ఆరునెలలు జాప్యం చేశారని, జాప్యం ప్రభావం రైతుల పడితే ఉపేక్షించేది లేదన్నారు. పరిశీలనలో ఎ.వెంకటేశ్వర్లు, టి.మాధవరావు ఉన్నారు.

వరి గడ్డి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని జగ్గడిగుంటపాలెంలో సోమవారం వాటిల్లిన అగ్ని ప్రమాదలంలో కుర్రా శివరామకృష్ణప్రసాద్‌కు చెందిన 13 ఎకరాలు, కుర్రా సీతారామయ్యకు చెందిన 12 ఎకరాల గడ్డివామి దగ్ధమయ్యాయి. బాధిత రైతులను సాంబిరెడ్డి మంగళవారం పరామర్శించి, ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. విద్యుత్ లైన్ల నుంచి వచ్చిన నిప్పురవ్వల కారణంగా వరిగడ్డి దగ్ధమైందని, వారికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.



బిల్లులను దహనం చేస్తున్న నాయకులు

విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఐ నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడానికి నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.కాశయ్య, జె.జాన్‌బాబు, కె.ఈశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.



కార్మికులకు కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

వారి ఆరోగ్యమే మంగళగిరి పరిశుభ్రం

పారిశుధ్య కార్మికులకు నూనెలు, సబ్బులు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

ఎండ తీవ్రతకు గురికాకుండా పారిశుధ్య కార్మికులు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సూచించారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. మంగళగిరి నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి పారిశుధ్య కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, సేఫ్టీ జాకెట్లను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో నిరంతరం పని చేస్తున్న సుమారు 400 మంది పారిశుద్ధ్య కార్మికులకు వీటిని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పంపిణీ చేస్తామన్నారు. ఒక్కో పారిశుధ్య కార్మికునికి మూడు లీటర్ల కొబ్బరి నూనె, 24 పెద్ద సబ్బులు, రాత్రులు పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ జాకెట్లు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ శారదాదేవి, అడిషనల్ కమిషనర్ హేమమాలిని పాల్గొన్నారు.

వివిఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముత్యం వెంకటరామాంజనేయులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అయనను అభినందించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ కళాశాల్లో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన వెంకటరామాంజనేయులు మేథమెటిక్స్ అండ్ గ్రాఫ్ థీరీపై పరిశోధన చేశారన్నారు. 'డి దూరాన్ని ఉపయోగించి గ్రాఫ్‌లో లైన్ తొలగించటం వలన వ్యాసార్ధం, వ్యాసాల మార్పు' అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ పి.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఆయన పరిశోధన పత్రాలను సమర్పించినట్లు చెప్పారు. డాక్టరేట్ పొందిన రామాంజనేయులును వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎస్.కుమారస్వామి, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి బి.హెచ్ రాజ్యలక్ష్మి అభినందించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు

- జగనన్న సురక్ష పై శిక్షణా కార్యక్రమం
- నేర్చుకున్న అంశాలను సక్రమంగా అమలు చేయాలి: జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి - నరసరావుపేట

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా, సమర్థవంతంగా అమలు చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ అతిథిగృహంలో సచివాలయ కార్యదర్శులకు, వార్డు వాలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమం అమలు గురించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా తీసుకొని అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, క్రమశిక్షణ సమయపాలన విధుల పట్ల అంకితభావంతో సచివాలయ , వార్డు వాలంటీర్లు పనిచేయాలని ఆదేశించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం రామ్మోహనరావు తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజా సమస్యలను సంతప్తి స్థాయిలో పరిష్కరించడం, అర్హులు ఎవరూ మిగిలిపోకుండా పథకాలను అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో జీవి సత్యనారాయణ వెల్లడించారు. సత్తెనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ తొలి దశలో గ్రామ సచివాలయాల సిబ్బందితోపాటు వాలంటీర్లు అన్ని ఇళ్లను సందర్శించి సురక్ష కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు.

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం గురించి స్థానిక శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆడిటోరియంలో వాలంటీర్లకు అవగాహన, విధి విధానాలపై సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ విజయ శ్రీ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రతి సచివాలయంలో ఒకరోజు ఉండి అర్జీలను వెంటనే పరి ష్కరించాలని అన్నారు. అనంతరం మండల ఎంపీడీవో మాధురి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వాలంటీర్లు సక్రమంగా చేయాలని, అశ్రద్ధ వహించి నిర్లక్ష్యం చేసే వాలంటీర్ల పై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

మద్యం దుకాణం వద్దు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు చెందిన మహిళలు జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. తహసిల్దార్ ఎస్.సురేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జె.విజయ్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం


ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండలంలో హెవీ లైన్ సబ్ స్టేషన్ లో 33కేవీ లైన్లో మరమ్మతులు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 10గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, అమరావతి మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

సీఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - రాజుపాలెం

గుడివాడలో టిడ్కో గృహాలు ఎవరు నిర్మించారో రాష్ట్ర ప్రజలకు తెలుసునని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో గుడివాడలో కట్టిన ఇళ్లను తానే కట్టానని సీఎం జగన్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంద ్న్నారు. చంద్రబాబును విమర్శించేటప్పుడు మంత్రి అంబటి రాంబాబు తన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని మురికిపూడి గ్రామంలో ఒంటి పులి రాజు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైనందున బాధితుల కుటుంబానికి జ్ఞానే శ్వర ఫౌం డేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. జాన్ సైదా మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.10,000 అందజేసినట్లు చెప్పారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - రాజుపాలెం

మండలంలోని బలిజెపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి కామేశ్వరరావు ఆరు వేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ గవతకట్ల జ్యోతి మాట్లాడారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ప్రపంచాన్ని ఏలే రోజు వస్తుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు.శంకరరావు అన్నారు. పదో తర గతి, ఇంటర్మీడియట్ లో నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమంలో భాగంగా సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు రూ.15 వేలు ప్రోత్సాహకం అం దిం చారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పాటిబండ్ల సాయివినీల (వేల్పూరు)కు రూ.15 వేలు, తర్వాతి మూడు స్థానాలు సాధించిన కొండవీటి ప్రజ్వల్ (88 తాళ్లూరు)కు రూ.10 వేలు, కొణతాల శ్రీవల్లి (అమరావతి), గుండా రత్నమాణిక్యం (క్రోసూరు)కు రూ.5 వేలు చొప్పున అందించారు. ఇంటర్మీ డియట్ లో ముప్పారపు మానస, బత్తుల దుర్గాప్రసాద్, కంభంపాటి నయోమి, ఉప్పు శ్రావణిలకు రూ.15 వేలు చొప్పున ప్రోత్సాహకాలు అందించారు.



సత్కారం పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే శంకరరావు

కర్లపూడిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-అమరావతి

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వివక్ష లేకండా సంక్షేమ సాయం అందుతోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు. శంకరరావు అన్నారు. మంగళవారం రాత్రి అమరావతి మండలం కర్లపూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.



న్యాయవాదులతో కన్నా సమావేశం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీ నారాయణ న్యాయవాదులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు అవినీతి అక్రమాలపై పోరాడే క్రమంలో టిడిపి రీగల్ సెల్ అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో టిడిపి కార్యకర్తలపై అన్యాయంగా అక్రమంగా పెట్టే కేసులపై లీగల్ సెల్ అండగా ఉండాలని అవసరమైతే ప్రైవేటు కేసులు వేయాలని సూచించారు.

కన్నాను కలిసిన టిడిపి నేతలు

కన్నా లక్ష్మీనారాయణను ఆ పార్టీ నియోజకవర్గ నేతలు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణను టిడిపి నాయకులు ఆతుకూరి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

ఐటిడిపి ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఐటిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇక్కుర్తి గ్రామానికి చెందిన విజయలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో తన నియామకానికి సహకరించిన కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి విజయమే లక్ష్యంగా ఐటిడిపి నాయకులు కృషి చేయాలని డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు,వైసిపి వైఫల్యాలను ఎండగట్టే విధంగా సోషల్ మీడియాలో చొచ్చుక్కుపోయేలా పని చేయాలని సూచించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ఐటిడిపి బాధ్యతలు అప్పగించడమే కాకుండా నిత్యం ప్రోత్సహించిన డాక్టర్ చదలవాడకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొడ్డపాటి పేరయ్య, కూరపాటి పెద్ద శీను,కూరపాటి చిన్న శీను,కనుమూరి రమేష్,కడియం కోటి సుబ్బారావు,ఊడతా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టోపై ప్రచారం

ప్రజాశక్తి-నరసరావుపేట

టిడిపి నియోజకవర్గ భాద్యులు డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో మంగళవారం లలితా దేవి కాలనీ (కాసి లింగేశ్వర నగర్),మాగం పుల్లారావు కాలనీ (ఎస్టీ కాలనీ) ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకత విధానాలను డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఇంటింటికి వెళ్లి వివరించారు.రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి ద్వారానే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు సికినం అమర్నాథ్,మెడబలిమి నవీన్,పాలగాని మల్లికార్జున రావు,పుచ్చకాయల బసవేశ్వర రావు,ముచ్చు వీరయ్య, చింతిల శ్రీనివాస్ రావు,ప్రభాకర్,చెన్నయ్య పర్యటించారు.



'మార్నింగ్ టీ విత్ నల్లపాటి" అనే కార్యక్రమం ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో ఉదయాన్నే టీ దుకాణాల వద్ద ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్యారడైజ్ కళ్యాణ మండపం సెంటర్ టీ దుకాణం వద్ద ప్రచార కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) శ్రీకారం చుట్టారు. స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకోవడంతో పాటు టిడిపి ప్రవేశపెట్టిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' గురించి వారికి అవగాహన కల్పించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఎలాంటి మంచి జరుగుతుందో అందరికీ వివరించారు. అనంతరం నల్లపాటి రాము మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వైసిపి హయాంలో ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మెడబలిమి నవీన్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అడుసుమిల్లి అప్పారావు, యలమంద గ్రామ టిడిపి నాయకులు యర్రమాసు ప్రసాద్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కోట నాగ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'పోలీసుల అండదండలతోనే వైసిపి దాడులు'

ప్రజాశక్తి - కారెంపూడి

అధికారం ఉందనే అహంకారంతో వైసీపీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నేతలపై దాడులకు దిగుతున్నారని టిడిపి సీనియర్ నాయకుడు పంగులూరి అంజయ్య ఆరోపించారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ చింతపల్లి గ్రామం నుండి ప్రతి రోజు టీ తాగేందుకు మండల కేంద్రమైన కారెంపూడికి వస్తారని, అతనితోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైదా సాహెబ్ కూడా ఉన్నారని, వేపకంపల్లి గ్రామానికి చెందిన అమర్ కొత్తపల్లి లక్ష్మణ్,గంటా కష్ణ కొత్తపల్లి కొండ, హైదరాబాదుకు చెందిన కొందరు కిరాయి గూండాలు దాడికి పాల్పడ్డారని, దాడి చేసినవారికి పోలీసులు రక్షణ కల్పించి మండలంలోని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో వారికి రక్షణగా ఉన్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని జిల్లా నాయకులు టిడిపి అధిష్టానం దృష్టికి సుకెళుతున్నట్టు చెప్పారు.

ప్రజాశక్తి
7
గుంటూరు జిల్లా
బుధవారం 21 జూన్ 2023



మాట్లాడుతున్న వై.కోటేశ్వరరావు

చేనేతల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఉద్యమాలు

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత ధర్నాలను జయప్రదం చేసిన చేనేతలకు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు స్థానిక మార్కండేయ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ తీవ్ర ఎండలున్నా చేనేత కార్మికులు ధర్నాలకు తరలివచ్చారని, సమస్యలో వారు ఎంత బాధపడుతున్నారో దీన్ని బట్టి అర్థమవుతోందని అన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఉద్యమించాలని చెప్పారు. చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం వచ్చేనెల ఒకటిన నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పి.బాలకృష్ణ, పి.నాగేశ్వరరావు, ఆర్.పరమేశ్వరరావు, కె.ఫ్రాన్సిస్, కె.కోటేశ్వరరావు, డి.రామారావు, బి.బాలతోడేరు, డి.మల్లేశ్వరరావు, కె.రవి, జి.వెంకటకృష్ణ, డి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఫుట్‌బ్రిడ్జి పనులకు అనధికార విద్యుత్

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక బాలికల హైస్కూల్ వద్ద కొమ్మమూరు కాల్వపై ఫుట్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని. పనులకు విద్యుత్ అవసరమై అనధికారికంగా విద్యుత్ తీగలపై వైర్లు వేశారని స్థానికులు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా విజిలెన్స్ ఇఇ విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. నిర్మాణ పనులకు అవరోధం జరగకుండా తాత్కాలిక సరఫరా తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించినట్లు తెలిసింది.



రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పట్టణంలోని 29, 30, 1, 2 వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ ఎస్ఎ నయుం అహ్మద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం నూరుశాతం అమలయ్యేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమయ పాలనతోపాటు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆయనవెంట మున్సిపల్ మేనేజర్ వెంకట్రావు ఉన్నారు. ఇదిలా ఉండగా ఒకటో వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వ్యర్థాలను రోడ్లపై వేయకుండా సిబ్బందికి ఇవ్వాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగిల్ మేజర్ సబ్జెక్టుపై 23న అవగాహన

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : జాతీయ విద్యా విధానం-2020 లో భాగంగా ఈ ఏడాది నుండి డిగ్రీ కోర్సులకు సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు పిబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సును ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు కాలేజీ ఆడిటోరియం నిర్వహిస్తామని చెప్పారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - మేడికొండూరు



పోస్టర్ ఆవిష్కరణలో కళాశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసు, సిఆర్ఏఎఫ్ కన్వీనర్ కారున్నిసా బేగం తదితరులు

బాల్య వివాహాల నిర్మూలనపై మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ నిర్వాహకులు సయ్యద్ కారున్నిసా బేగం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు. అంతకన్నా తక్కువ వయసులోనే పెళ్లిళ్లు చేస్తే చట్టరిత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాల వచ్చే అనార్థలపై రాజా రామ్మోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి సంఘసంస్కర్తలు ఎంతో చైతన్యం కల్పించారన్నారు. బాల్యవివాహాల వల్ల ఆరోగ్య సమస్యలూ వస్తాయన్నారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామస్థాయి నుండి ఒక కమిటీ ఉంటుందని తెలిపారు. బాల్య వివాహను నియంత్రణకు జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన స్థాయిలో ఆర్‌డిఒ, మండల స్థాయిలో తహశీల్దార్, గ్రామస్థాయిలో పంచాయతీ సర్పంచ్ కార్యదర్శి, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు ఒక కమిటీగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డిస్ప్లే చైర్మన్ డాక్టర్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ఎమ్ ప్రోగ్రాం అధికారి బి.రవికుమార్, ఏవో సీతారామయ్య, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ శ్రీహరిరావు, చంద్రమౌళి, రాము, మల్లేశ్వరి, కోటేశ్వరరావు, కెఎస్ఆర్ పాల్గొన్నారు.

ఏడాదంతా చేస్తారా.. అని కలెక్టర్ అడుగుతున్నారు..



ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనుల పురోగతిపై హెచ్ఎంలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ శ్రీరమ్య మంగళవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. పనుల పురోగతి వివరాలను లిఖితపూర్వకంగా తీసుకున్నారు. ఎంఇఒ మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఏడాదంతా పనులు చేస్తూనే ఉంటారా? అని వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశ్నిస్తున్నారని, ఈ నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని కోరారు. ఎంపిడిఒ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు వారికి కేటాయించిన బాధ్యతలను నెరవేర్చాలని, ప్రతి స్కూళ్లలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీస్ వెల్ఫేర్ అసిస్టెంట్ కచ్చితంగా పాఠశాలలను సందర్శించి ఫొటోలను అప్‌లోడ్ చేయాలని చెప్పారు. సమావేశంలో ఎఇ జాకిర్, ఎంఇఒ-2 లీలారాణి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు విద్యా, వసతి సౌకర్యాలు

ప్రజాశక్తి-గుంటూరు



పుస్తకాలు అందచేస్తున్న శ్రీహరిరెడ్డి తదితరులు

ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ దయాకర్ మూడు దశాబ్దాల క్రితం సామాజిక స్పహతో వీధి, అనాథ బాలలను చేరదీసి వారికి కావలసిన ఉచిత భోజనం, వసతి కల్పిస్తూ, పాఠశాల నుండి కళాశాల స్థాయి విద్యావంతులయ్యే అవకాశాలు కల్పించారని తద్వారా అనేకమంది విద్యార్థులు ఇంజినీర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, అకౌంటెంట్లు తదితర రంగాలలో స్థిరపడ్డారని ప్రముఖ ఆడిటర్, దయ హృదయ సేవా సంస్థ అధ్యక్షులు తుమ్మూరు శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అమరావతి రోడ్డు, అన్నదాన సమాజ ప్రాంగణంలో దయాహృదయ సేవా సంస్థలో ఇంజినీరింగ్ విద్యార్థికి పుస్తకాలు అందించారు. శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ దయా హదయ సేవా సంస్థకు క్రేన్, రోటరీ, ఐటిసి, పోలిశెట్టి, బొమ్మిడాల, ట్రిపుల్ ఎక్స్ మాణిక్యవేలు వంటి నగరంలోని అనేకమంది ప్రముఖులు చేయూతనందించి పేద అనాథ బాలలు క్రమశిక్షణతో చదువుకొని వారికి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించారని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆరవ తరగతి నుండి హైస్కూలు, జూనియర్, డిగ్రీ, పీజీ చదువుకొనే బాలురకు ఉచిత వసతి, అల్పాహారం, భోజనంతో పాటు ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులకు దాతల సహకారంతో ఫీజులు కూడా చెల్లించే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నగరంలోని అన్ని సామాజిక తరగతులకు చెందిన పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రవేశాల కొరకు అధ్యక్షులు ఆడిటర్ శ్రీహరిరెడ్డి (9440264619)ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎ.బ్రహ్మేంద్రరావు, కోశాధికారి కె.సుబ్రహ్మణ్యం, సభ్యులు కె.శివరామిరెడ్డి, పీపీకే రామారావు, జి.శ్రీనివాస్, డాక్టర్ కె.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

3433 సిసిఆర్‌సి కార్డులు లక్ష్యం



ప్రజాశక్తి - పెదనందిపాడు : ఏడాది 3433 మంది కౌల్దార్లకు గుర్తింపు కార్డుల అందించాలనేది లక్ష్యమని తహశ్శల్దార్ షేక్ సుభాని అన్నారు. తన కార్యాలయంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. ప్రతి కౌలురైతునూ గుర్తించి భూ యజమాని అంగీకారంతో కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాల అందుబాటుపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి బి.సుధారాణి, ఆర్ఐ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మట్టి సేకరణలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది

ఒక్కో కేంద్రం నుండి 40 నమూనాలు

భూసార పరీక్షల కోసం సేకరణ

ప్రజాశక్తి-తెనాలి

భూసార పరీక్షలకు మట్టి నమూనాలను సేకరించినట్లు మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ మంగళవారం తెలిపారు. మండలంలోని ప్రతి రైతు భరోసా కేంద్రం నుంచి కనీసం 40 నమూనాలను సేకరించామన్నారు. మండలం మొత్తం మీద వివిధ ప్రాంతాల నుంచి దాదాపుగా 750 నమూనాలను సేకరించి, భూసార పరీక్షలకు పంపామన్నారు. భూసార పరీక్ష ద్వారా భూమికి ఎంత మోతాదులో నత్రజని, పొటాష్, భాస్వరం అవసరమో తెలుస్తుందని, తద్వారా ఎరువుల యాజమాన్యం రైతులకు సులభమవుతుందని అన్నారు. పిఎం కిసాన్ ఇకెవైసి చేయించుకోని రైతులు త్వరితగతిన రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి చేసుకోవాలని కోరారు. తొలకరి ప్రారంభమైన నేపథ్యంలో రైతులు సాగుకు సమాయత్తం కావాలన్నారు.



ఎంఇఒలను సత్కరిస్తున్న ఎస్టీయు నాయకులు

ఎంఇఒలకు సత్కారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మండల నూతన ఎంఇఒ-2గా డి.నాగేశ్వరరావు మంగళవారం విధులు చేపట్టారు. ఈయన గతంలో బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఎంఇఒగా పని చేశారు. ఎంఇఒ-1 జి.సత్యనారాయణమూర్తిని, నూతన ఎంఇఒను ఎస్టీయు నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె.జోజప్ప, మండల అధ్యక్ష కార్యదర్శులు బి.సురేష్‌బాబు, ఎల్.రవీంద్రరావు, గౌరవాధ్యక్షులు ఎస్.వరకుమార్, నాయకులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎం.అజయ్‌రెడ్డి, ఆర్.కుమార్‌స్వామి, ఎన్.మధుబాబు, ఎం.పద్మావతి, ఎం.నాగరాజు, జి.భారతిరాజు, ఎస్కే మస్తాన్, కె.శామ్యూల్, యుటిఎఫ్ తాడేపల్లి అధ్యక్ష కార్యదర్శులు ఆనందకుమార్, సుబ్బారావు, సీనియర్ నాయకులు అన్వర్, అనంతసేవ పాల్గొన్నారు.

అమరావతి ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు



సమాజంలో ప్రతిభ గల పేద విద్యార్థులను ఆదుకోవాలని ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శామ్యూల్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ బాలికల వసతి గృహంలో మంగళవారం అమరావతి ఫౌండేషన్ ఆధ్వరంలో ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. శామ్యూల్ మాట్లాడుతూ మహిళల అక్షరాస్యత పెరిగితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యను ప్రోత్సహించటానికి అమరావతి ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కె.నరసింహారావు, కార్యదర్శి ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత మేనేజర్ పి.సాంబశివరావు పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో సంఘీభావ నిధి వసూళ్లలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, తదితరులు

ఓటేయనందుకు బిజెపి దాడులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

త్రిపురలో బిజెపికి ఓటు వేయలేదని ప్రజలపై బిజెపి గుండాలు చేస్తున్న దాడులను ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో జరిగిన త్రిపుర బాధితుల సంఘీభావ నిధి వసూళ్ల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ బీజేపీ త్రిపురలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి సిపిఎం కార్యకర్తలపై దాడులు, సిపిఎం కార్యాలయాలు తగలబెట్టడం, బిజెపికి ఓటు వేయలేదని అక్కడ బిజెపి గుండాలు ప్రజలపై గమనకాండకు దిగడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి యేతర పాలనలో ఉన్న రాష్ట్రాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. దేశ సంపదను మొత్తాన్ని అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దూచిపెడుతూ ఎన్నికల సమయంలో వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో నిధులను రాబట్టుకొని ప్రత్యర్థులపై, ప్రజలపై ఈ విధమైన దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ విధమైన దాడులకు పాల్పడుతున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, ఎ.ప్రసాదరావు, జె.రాజకుమార్, షేక్ సైదులు, ఆర్.పురుషోత్తం, మస్తాన్‌వలి, జి.బాలకృష్ణ, జి.ఉమశ్రీ, ఎం.హరి పోతురాజు, వై.వెంకటరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో విరాళాల సేకరణ చేపట్టగా సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. సిపిఎం, ప్రజా సంఘాలపై బిజెపి మూకలు దాడులకు తెగబడుతున్నాయని చెప్పారు. కార్యాలయాలు, కార్యకర్తల నివాసాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టిస్తున్నారని అన్నారు. ఈ దాడులను ఖండించడంతోపాటు బాధితులకు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.జాలయ్య, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, ఎం.వెంకటరెడ్డి, టి.బ్రహ్మయ్య, జి.నాగేశ్వరరావు, చిన్నారావు, జి.రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆల్ ఇండియా కిసాన్ సభ పిలుపు మేరకు ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సహాయ నిధి సేకరణ చేపట్టారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు డి.వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు కె.శివన్నారాయణ, ఎస్.మోహన్‌రావు, బి.నాగేశ్వరరావు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

నికో కంపెనీ ఎదుట కార్మికుల నిరసన

- ఇంక్రిమెంట్లు, తాగునీరు, మరుగుదొడ్ల సమస్యల పరిష్కారానికి డిమాండ్
- యాజమాన్యం స్పందించకుంటే 26 తర్వాత ఎప్పుడైనా సమ్మె



కంపెనీ ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆయిల్ ఆగ్రో కంపెనీలో దశాబ్దాల కాలం నుండి పనిచేస్తున్న కార్మికులకు తమ సమస్యలపై కంపెనీ ఎదుట మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సరైన ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని, తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యం క్యాంటీన్ సదుపాయాలు కల్పించాలని యజమాన్యానికి పలుమార్లు విన్నవించినా స్పందన లేదని మండిపడ్డారు. తెల్లవారు జామున 5.30 గంటల నుండి చేపట్టిన నిరసనలో నికో ఆయిల్ ఆగ్రో కంపెనీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులతో చర్చలు జరపాలన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత యాజమాన్య కక్ష్య చర్యలు సాధింపుగా ఉన్నాయన్నారు. కొద్దిమంది కార్మికులను తొలగించేందుకు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంక్రిమెంట్‌లు పెంచాలని, కనీస సౌకర్యాలైన మంచినీరు మరుగుదొడ్లు క్యాంటీన్ వంటి సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరారు. దీనిపై యాజమాన్యం స్పందించకుంటే 26వ తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ఎం బాషా, ఎం.వెంకటేష్, కె.శ్రీనివాసరెడ్డి, రహంతుల్లా ఖాసిం, మీరాసాహెబ్, మహేష్, చలపతి, రాంబాబు, సాంబశివరావు, భూపతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోడిగుడ్డు సత్రం హాస్టల్‌ను ప్రారంభించాలి

ప్రజాశక్తి-గుంటూరు



అధికారికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గుంటూరు నగరంలోని, బిఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న కోడిగుడ్డు సత్రం హాస్టలను ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ ఎఎస్‌డబ్ల్యూఒ చెంచులక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.బాలాజీ, ఎం.కిరణ్ మాట్లాడుతూ నగరంలో కొన్నేళ్లుగా ప్రారంభానికి నోచని కోడిగుడ్డు సత్రం హాస్టళ్లను తక్షణమే ప్రారంభించి, విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని కోరారు. ఎంతో మంది పేద విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లు సొంత భవనాల్లేని కారణంగా అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కోడిగుడ్డు సత్రం హాస్టల్‌ను ప్రారంభించడానికి స్థానిక అధికారులు వాయిదాలు వేస్తూ, నిరుపయోగంగా ఉంచటం సరికాదన్నారు. కోడిగుడ్డు సత్రం హాస్టల్‌ని వెంటనే ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రూపస్, నగర కార్యదర్శి సమీర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జావలిన్ త్రోలో రేష్మికి కాంస్యం

ప్రజాశక్తి-గుంటూరు



ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈనెల 15-19 వరకూ నిర్వహించిన 62వ జాతీయ అంతరాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో గుంటూరుకు చెందిన కె.రేష్మి మహిళల జావలిన్‌త్రోలో కాంస్య పతకం సాధించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జివిఎస్ ప్రసాద్, డిపిఎస్ డైరెక్టర్ చుక్కపల్లి రాకేష్, రేమాండ్స్ షోరూం అధినేత టి.అరుణ్‌కుమార్, అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షులు సహస్ర ఆర్థో న్యూరో క్లినిక్ అధినేత డాక్టర్ ఎం.శివకుమార్ తదితరులు రేష్మికి అభినందనలు తెలిపారు. కె.రేష్మిని స్పాన్సర్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పల్నాడు కలెక్టరేట్‌లో ఎడ్యుకేషన్ సెల్

ప్రజాశక్తి - నరసరావుపేట : పల్నాడు జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు ఈ నెల 19 నుండి వారం రోజులు పాటు ఉన్నత చదువులపై అవసరమైన సమాచారాన్ని అందించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించే విధంగా కలెక్టరేట్‌లో 'ఎడ్యుకేషన్ సెల్'ను ప్రారంభిచారు. ఈ సెల్‌కు మంచి స్పందన లభిస్తోంది. మంగళవారం నాటికి సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 38 మంది విద్యార్థులు, జిల్లా విద్యా శాఖకు సంబంధించి 16 మంది, వెనుబడిన తరగతుల శాఖకు సంబంధించి ఒకరు తమ సందేహాలపై సంప్రదించినట్లు కలెక్టర్ కార్యాలయం తెలిపింది.

వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు నెలాఖరు వరకే గడువు

ప్రజాశక్తి-గుంటూరు : వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువు ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2023-24 మొదటి అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువు ఉందని, జూలై 1 నుండి పన్ను బకాయిపై రూ.100కి రూ.2 వడ్డీ పడుతుందని తెలిపారు. ఇప్పటికే డిమాండ్ నోటీసులు సచివాలయాల వారీగా పంపిణీ చేశామని, ఎవరికైనా అందకుంటే అందుబాటులోని వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శి ద్వారా తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థల పన్నులు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్లతో పాటు భారత్‌పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్డులోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్డులోని 148 వార్డు సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లలోనూ పన్ను చెల్లించవచ్చని తెలిపారు.

తులసీ రామచంద్రప్రభు పుట్టినరోజు సందర్భంగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసీ రామచంద్రప్రభు పుట్టిన రోజును పురస్కరించుకొని తులసీ గ్రూప్ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆదిత్య మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసింది. ఉదయం 9.30 నుంచి ప్రారంభమైన ఈ క్యాంప్ రాత్రి 7 గంటల వరూ కొనసాగింది. వందలాది మందికి పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలున్న వారికి సరిపడా మందులు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా తులసీ రామచంద్రప్రభు మాట్లాడుతూ సాటిలేని వైద్య సాంకేతికత, అత్యాధునిక సదుపాయాలతో, నిష్ణాతులైన వైద్య బృదంతో రోగులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ పాకనాటి కృష్ణస్రవంత్, డాక్టర్ అమూల్యను తులసీ రామచంద్రప్రభు అభినందించారు. కృష్ణస్రవంత్, అమూల్య మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదికి, మూలాలను మరిచిపోకుండా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వేలమందికి ఉపకార వేతనాలు పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి తులసి రామచంద్రప్రభు అని కొనియాడారు. కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ, డాక్టర్ కాశీరాం డాక్టర్ రాంబాబు, పాకనాటి రమాదేవి, ఏటుకూరు మాజీ సర్పంచ్ వుగ్గిరాల సీతారామయ్య, మిరియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



వైద్యులతో రామచంద్ర ప్రభు



తనిఖీలు చేస్తున్న అధికారులు

విద్యాసంస్థ బస్సుల్లో రవాణా శాఖ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ వాహన తనిఖీ అధికారులు మంగళవారం స్కూలు, కాలేజి బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు గుంటూరు ఉపరవాణా కమిషనర్ షేక్.కరీం తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరుగుతున్న బస్సుపై 1 కేసు, పర్మిట్ లేని స్కూల్ బస్సుపై 2 కేసులు, యూనిఫాం లేకుండా తిరుగుతున్న స్కూల్ బస్‌పై 1 కేసు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ లేనందుకు, ట్యాక్స్ కట్టనందుకు, సరైన పత్రం లేనందున ఒక్కొక్క కేసు చొప్పున మొత్తం 8 కేసులు నమోదు చేశారు. స్కూల్, కాలేజి యాజమాన్యాలు తమ బస్సులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రాలు కలిగి ఉండాలని, తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగిన వాహనాన్ని అనుమతించాలని కరీం స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయన్నారు.